## పసుపు సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి


రైతులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న అధికారులు

మహబూబాబాద్ రూరల్, జూలై 12 : పసుపు సాగులో రైతులు ఆధునిక పద్ధతులను పాటించాలని మల్యాల ఉద్యాన కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ జే చీనానాయక్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత కే భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రైతుల అవగాహన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో పసుపు, వివిధ ధాన్యాల సాగులో మెళకులను పాటించి సాగు చేయాలన్నారు. సదస్సులో పాల్గొన్న రైతులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరియన్న, శాస్త్రవేత్తలు రాంబాబు, దామోదర్, డాక్టర్ మాలతి, ఐకాన్ అవార్డ్ గ్రహీత జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఊరూరా పీరీల సందడి


గూడూరులో ఊరేగుతున్న పీరీలు

దంతాలపల్లి/చిన్నగూడూరు/గూడూ రు, జూలై 12: ఊరూరా పీరీల సందడి నెలకొంది. త్యాగాలకు ప్రతీకగా ముస్లిం లు ఈ పండుగను జరుపుకుంటారు. మొహర్రం పండుగను పురస్కరించుకొని పీరీలను ఊరేగిస్తున్నారు. దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్ల, పెద్దముప్పారం, దాట్ల, దంతాలపల్లి గ్రామాల్లో పీరీల ఉత్సవాలు శుక్రవారం ఆకట్టుకుంది. గ్రామాల్లో పీరీలను ఊరేగించగా ప్రజలు మొక్కులు చెల్లించారు. చిన్నగూడూరు మండల కేంద్రంలో పీరీలకు గ్రామస్తులు జలాభిషేకంతోపాటు ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ పీరీలను ఊరేగించారు. సురేష్, యాకూబ్, వెంకటేశ్, వంశీ, మీరాసాహెబ్, నవీన్, అనిల్, ఉపేందర్, షాజహాన్ పాల్గొన్నారు.


నర్సింహులపేట: పెద్దనాగారంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్ఎం జానకీ సుమన

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

డోర్నకల్/కురవి/ నెల్లికుదురు/నర్సింహులపేట/పెద్దవంగర, జూలై 12: బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ఘనంగా వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. డోర్నకల్ మండలంలోని పదోన్నతి పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులను పీఆర్టీయూ టీఎస్ మండల కమిటీ శుక్రవారం పూలమాల వేసి, మెమొంటో శాలువతో ఘనం గా సన్మానించింది. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంపటి సీతారాములు, ఎంఈవో పూల్‌చంద్, ఎంఎన్‌వో లక్ష్మా, పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి డీఎస్ వినోద్ కుమార్, పీఆర్టీయూ రాష్ట్ర బాధ్యులు అంగోత్ రమేశ్, శ్రీధర్, కృష్ణరెడ్డి, ప్రభుదాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కురవి ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. వారి స్థానంలో బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. హెచ్ఎం వాహిద్ అధ్యక్షత వహించగా ఉపాధ్యాయ బృందం శ్రీధర్, లక్ష్మయ్య, విజయ్‌రాజ్, శ్యామలాదేవి, విజయలక్ష్మి, దైద వెంకటేశ్వర్లు, బొందిలి వెంకన్న, నర్సింహాచారి, మల్లికార్జున్, రవీందర్, కె.రాజు, కళావతి, ఉదయమ్మ, మాలు పాల్గొన్నారు. నెల్లికుదురులోని జడ్పీ పాఠశాల నుంచి ఆరుగురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా ఘనంగా సన్మానించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మమత, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. నర్సింహులపేట పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్ఎం జానకీ సుమన అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు సికిందర్, నగేశ్, శ్యామల పాల్గొన్నారు. పెద్దవంగర మండలం రామచంద్రుతండా(ఆర్‌సీ) ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న గుర్రం శేఖర్‌ను తండావాసులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. హెచ్ఎం ఎ.విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ చిలుకమ్మ, హెచ్ఎం సీహెచ్.సతీష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కల్యాణి, ఉపాధ్యాయ సంఘ నాయకులు సోమరపు ఐలయ్య, యాకుబ్‌పాషా, మురళి, ప్రభాకర్, బాలరాజు, వెంకన్న, జనార్ధన్, అజయ్, అంగన్‌వాడీ టీచర్ మమత పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 12 : రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని బస్టాండ్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.8వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు గుగులోత్ సూర్యప్రకాశ్, జ్యోతిబసు, సింహాద్రి, రాజేశ్, రాకేశ్, వీరేందర్, కల్యాణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

CHANGE OF NAME

★I, KAPARABOINA SAROJINI DEVI (Old Name) R/o. H.No. 3-10-96, Reddy Colony, Hanamkonda Dist.- 506001, have changed my name as KAPARABOINA SAROJA, W/o. KAPARABOINA RAJASHEKARAM (New Name).
NTW-00

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# గ్రామాల అభివృద్ధిలో అధికారులే కీలకం

- మంత్రి సీతక్క
- కొత్తగూడ రైతువేదికలో 'ప్రజాదర్బార్'


ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న మంత్రి సీతక్క , అధికారులు

కొత్తగూడ, జూలై 12: గ్రామాల అభివృద్ధిలో అధికారులదే కీలక పాత్ర అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థమే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి 15 రోజులకోసారి ఉన్నతస్థాయి అధికారులు, కలెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని చెప్పారు. వెనుకబడిన ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సానిటేషన్, వైద్య, ఆరోగ్యశాఖ, విద్యా తదితర ప్రతిఫలాలను వారికి అందించి జీవన ప్రమాణాలను పెంచాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వాటర్‌ట్యాంక్‌లు క్రమంతప్పకుండా శుభ్రం చేయించాలన్నారు. వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గంజాయి పండించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, యువత మాదకద్రవ్యాలు, డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయం, హార్టికల్చర్, అటవీశాఖ, తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. స్వయంగా మంత్రి వినతులను స్వీకరించి వివిధ శాఖలకు అందించారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ప్రాజెక్టు డైరెక్టర్ ఐటీడీఏ ఏటూరు నాగారం చిత్రామిశ్రా, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, జిల్లా అటవీశాఖ అధికారి బత్తుల విశాల్ పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మంత్రి సీతక్క శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వేలుబెల్లిలోని కత్తెర్లవాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.5కోట్లు, ఎదుళ్లపల్లి నుంచి కుందనపల్లి వరకు వెళ్లే రోడ్డు నిర్మాణం కోసం రూ.5.8కోట్లు మంజూరు కాగా, ఆయా పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజాదర్బార్‌కు వందలాది సంఖ్యలో వినతులు సమర్పించేందుకు మహిళలు రాగా, ఓ మహిళ తన పాపను ఎత్తుకొని వినతిపత్రాన్ని అందించేందుకు వెళ్తుండగా ఏడవడంతో అక్కడే ఉన్న మహిళా కానిస్టేబుల్ సుమలత ఎత్తుకొని పాపతల్లి వచ్చే వరకు ఆడిస్తూ, విధులు నిర్వర్తించింది.

## 'మోదీ పాలనలో ఆర్థిక అసమానతలు'

చిన్నగూడూరు, జూలై 12: ప్రధాని మోదీ పాలనలో దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండంరాజుపల్లిలో సీపీఐ మండల కార్యవర్గ సమావేశం శుక్రవారం జరగ్గా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు భారీ పెరగడంతోపాటు నిరుద్యోగ సమస్య ఎక్కువైందని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కమ్యూనిస్టుల పోరాటాలే మార్గ నిర్దేశమన్నారు. మండల కార్యదర్శి శేషాద్రిరెడ్డి, నాయకులు స్టాలిన్, వెంకన్న ఉన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు

## ముదిరాజ్‌లను బీసీ ఏలో కలపాలి

కేసముద్రం, జూలై 12: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలో కలపాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజ్ మహాసభ సంఘం పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15 నుంచి 20 వరకు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించాలని పిలుపునిచ్చారు. ఎదరబోయిన సూరయ్య, లింగాల పిచ్చయ్య, శ్రీనివాస్, అశోక్, విజేందర్, శ్రవణ్, సత్యనారాయణ ఉన్నారు.


ఎంపీని కలిసిన మున్నూరుకాపు కులస్తులు

## వద్దిరాజును కలిసిన మున్నూరుకాపులు

కేసముద్రం, జూలై 12: బీఆర్ఎస్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను మండలంలోని మున్నూరుకాపు కులస్తులు శుక్రవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో కలిశారు. పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా ఎన్నికైన ఆయన్ను ఘనంగా సన్మానించారు. చందా గోపి, సింగంశెట్టి ఏకాంతం, కముటం శ్రీనివాస్, బనిశెట్టి వెంకటేశ్, మామిడి శోభన్‌కుమార్, అశోక్ ఉన్నారు.


విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న ఎంఈవో, దాత, ఉపాధ్యాయుడు ప్రభుదాసు

## సర్కారు బడుల బలోపేతానికి సహకరించాలి

డోర్నకల్, జూలై 12: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని ఎంఈవో పూల్‌చంద్ అన్నారు. శుక్రవారం డోర్నకల్ ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు ప్రభుదాసు 53మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, టై, బెల్టు, షూ, బ్యాగులు, పలకలను ఎంఈవో పూల్‌చంద్, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు గౌషియా చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో పూల్‌చంద్ మాట్లాడారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు గౌషియా దంపతులను సన్మానించారు. ఎంఎన్‌వో లక్ష్మా, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంపటి సీతారాములు, కాంప్లెక్స్ హెచ్ఎం నర్సింహారావు, ఎంపీపీఎస్ హెచ్ఎం వెంకట్రావ్, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, డీఎస్‌వినోద్ కుమార్, శ్రీధర్, అంగోత్ రమేశ్, రైల్వే ఎస్ఎస్ కనకరాజు పాల్గొన్నారు.

## భావి తరాల కోసం మొక్కలు నాటాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 12 : భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హరితమిత్ర అవార్డ్ గ్రహీత దైద వెంకన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని కృష్ణకాలనీలో ప్రజా హృదయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లి తరుణ్, రజిత దంపతుల కుమారుడు రుద్రాజ్ బర్త్ డే సందర్భంగా మొక్కను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వాతావరణంలో కాలుష్యం పెరిగిందని, అడవుల విస్తీర్ణం భారీగా తగ్గడం వల్లే సమృద్ధిగా వానలు కురవడంలేదన్నారు. పలు రకాల ఫంక్షన్ కార్యక్రమాల్లో మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని సూచించారు. గూడెల్లి నాగయ్య, సంఘమిత్ర అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## తొర్రూరులో అన్నదానం


అన్నదానం చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

తొర్రూరు, జూలై 12: లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్, ప్రస్తుత జిల్లా సలహాదారు డాక్టర్ సుధాకర్‌రెడ్డి బర్త్ డే సందర్భంగా శుక్రవారం తొర్రూరులో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పూర్వ గవర్నర్, తొర్రూరు చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు లయన్స్ క్లబ్ సమాజానికి అవసరమయ్యే కార్యక్రమాలను చేస్తూ ప్రజల మన్ననలు పొందాలన్నారు. చీదర మహేశ్ కూతురు చీదర వైష్ణవి బర్త్ డే సందర్భంగా ఆయన ఆర్థిక సహకారంతో 400 మం దికి అన్నదానం చేశారు. జోన్ చైర్మన్ రేగూరు శ్రీదేవి, రేగూరు వెంకన్న, దామర సురేశ్, ముడుపు రవీందర్‌రెడ్డి, దారం కుమారస్వామి, వేమిశెట్టి జగదీశ్, క్లబ్ ట్రెజరర్ బోనగిరి శంకర్ పాల్గొన్నారు.

### విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ డాక్టర్ కొండపల్లి సుధాకర్‌రెడ్డి బర్త్ డే సందర్భంగా తొర్రూరు మండలం ఫత్తేపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం 30 విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు మాధవపెద్ది వాణి వాటర్ బాటిల్స్ అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గాదె మణి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. సేవా తరుణి సెక్రటరీ ఆమంచి రాధిక, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

కేసముద్రం, జూలై 12: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి అంతస్థులో శుక్రవారం డిగ్రీ అడ్మిషన్లను ప్రారంభించిన ఆయన మాట్లాడారు. నూతనంగా ఏర్పాటవుతున్న డిగ్రీ కళాశాలలో ఫస్టియర్ చదివే విద్యార్థులు బీఎస్సీ (మ్యాథ్స్, బీజెడ్సీ), బీఏ, బీకాం కోర్సుల్లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, కామర్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ బోధించే అధ్యాపకులు మహబూబాబాద్‌లోని నూకల రాంచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

కేసముద్రం, జూలై 12: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కల్వల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు నరేందర్ అన్నారు. మండలంలోని కల్వల ప్రభుత్వ పాఠశాలలో చదివిన కొయ్యగూరి హరిణీ 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. శుక్రవారం ఆమెను పాఠశాలలో అభినందించారు. ఉపాధ్యాయులు రూ.5016, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య రూ.1500, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గంట పుష్పలత రూ.వెయ్యి అందించారు.

హరిణీ తల్లిదండ్రులు దేవేందర్-కవిత దంపతులను సన్మానించారు. గ్రామస్తులు గండి శ్రీనివాస్, గంట కవిత, మాందాటి కళావతి, ఉపాధ్యాయులు ఏకాంబ్రం, భిక్షపతి, రాజేంద్రచారి, రాములు, శ్రీనివాస్, పార్వతి, సీఆర్‌పీ ఉదయ్ ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడికి గాయాలు


గాయాలతో లింగన్న

కొత్తగూడ, జూలై 12: మండలంలోని వేలుబెల్లికి చెందిన ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజులు సరి చేస్తున్నండగా ఓ యువకుడికి గాయాలైన ఘటన మండలంలో శుక్రవారం జరిగింది. వేలుబెల్లికి చెందిన కొంపెల్లి లింగన్న వ్యవసాయ ట్రాన్స్‌ఫారం సరిచేద్దామని, ట్రాన్స్‌ఫార్మర్ బందేసి విద్యుత్ స్తంభం ఎక్కాడు. ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో కిందపడిపోయాడు. వెంటనే స్థానికులు గమనించి 108లో నర్సంపేట ఆస్పత్రికి తరలించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తొర్రూరు, జూలై 12: విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. శనివారం తొర్రూరు సబ్‌స్టేషన్, హరిపిరాల సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు తొర్రూరు పట్టణంతో పాటు సోమ్లాతండా, చింతలపల్లి, హచ్చు తండా, కొమ్మనపల్లితండా, హరిపిరాల, వెంకటాపురం, అమర్‌సింగ్‌తండా, పెద్ద దుబ్బ తండా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఎంపీటీసీలకు సన్మానం

తొర్రూరు, జూలై 12: సమాజ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని ఆర్డీవో నర్సింగరావు అన్నారు. పదవీకాలం ముగిసిన ఎంపీపీ, ఎంపీటీసీలను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సత్కరించారు. మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, తహసీల్దార్ వినోద్‌కుమార్‌తో కలిసి సత్కరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ఎంపీటీసీల కృషి మరవలేనిద ని కొనియాడారు. మాజీ ఎంపీపీ తూ ర్పా టి చిన్న అంజయ్య, ఎంపీవో గౌస్, మా జీ కో ఆప్షన్ సభ్యుడు అంకూస్, మాజీ ఎం పీటీసీలు దొనుక ఉప్పలయ్య, ముద్దం వి క్రంరెడ్డి, ధర్మారపు కిరణ్, భూక్య గణేశ్, ప ల్లె దేవమ్మ, వల్లపు గోపమ్మ, కుంభం సుకన్యారెడ్డి, మునిగేటి శోభ, అలివేలు పాల్గొన్నారు.

## 'దుర్వాసన సమస్యను పరిష్కరించాలి'

మరిపెడ, జూలై 12: మున్సిపల్ కేంద్రంలోని పూలబజార్‌లో కొంతకాలంగా అంతర్గత రోడ్డు బురదగా మారి తీవ్రమైన దుర్వాసన వస్తోందని కాలనీకి చెందిన మహ్మద్ ముక్తార్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్‌గా మారింది. మున్సిపల్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవటం లేదని, బురదమయంగా మారి న వీధిల్లో పందుల స్వైరవిహారం, దోమల వ్యాప్తి తో పిల్లలు జ్వరాల బారిన పడుతున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించకపోతే బురదలోనే రోజంతా కూర్చొని నిరసన కొనసాగిస్తానని ముక్తార్ తెలిపారు.

## విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### టీజీ ఎన్‌పీడీసీఎల్ చైర్మన్ వేణుగోపాల్‌చారి


ఫిర్యాదులు స్వీకరిస్తున్న వేణుగోపాలచారి

డోర్నకల్, జూలై 12: విద్యుత్ సమస్యలపై ప్రజలు చేసిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కరించాలని టీజీ ఎన్‌పీడీసీఎల్ చైర్‌పర్సన్ వేణుగోపాలచారి అన్నారు. శుక్రవారం డోర్నకల్ మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారవేదిక నిర్వహించారు. కురవి, డోర్నకల్, గార్ల, కొత్తపేట, సీరోలు, విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 12మంది వివిధ సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైనచోట మిడిల్ పోల్స్ వెంటనే వేయాలని, లేకుంటే అగ్ని ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. ఏఈలు గ్రామాల్లో పోల్ టు పోల్ పరిశీలించాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చే యాలని, మూడు ఇనుప స్తంభాలను తొ లగించాలని బూర్గుపాడుకు చెందిన రైతులు కోరారు. బుద్ధారం గ్రామానికి చెందిన రైతులు రాంపురం ఫీడర్ ట్రాన్స్‌ఫార్మర్ అధిక లోడు పడి సమస్య ఏర్పడుతోందని తెలిపారు. సత్యనారాయణపురం సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తే కరెంట్ సమస్య తొలిగిపోతుందని చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కే.రమేశ్ (మెంబర్ టెక్నికల్), ఆర్.చరణ్‌దాసు (మెంబర్ ఫైనాన్స్), ఎన్ నరేందర్ (ఇండిపెండెంట్ మెంబ ర్), కురవి ఏడీఈ రమేశ్, ఏఈలు కిరణ్, మహేందర్‌బాబు పాల్గొన్నారు.

## గుమస్తాల సంఘం నూతన కమిటీ


అధ్యక్ష, కార్యదర్శులు సోమేశ్వర్, ప్రశాంత్‌రెడ్డి

కేసముద్రం, జూలై 12: గుమస్తాల సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా బొల్లు సంపత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కొడకండ్ల ప్రశాంత్‌రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం మార్కెట్ యార్డులో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఆరెపు మధు, సిరికొండ శ్రీకాంత్, సహాయ కార్యదర్శులుగా లెక్కల దేవేందర్‌రెడ్డి, బానోత్ హనుమ, కోశాధికారిగా ఆకారపు రవీంద్రాచారి, గౌరవ అధ్యక్షుడిగా ముత్యాల శివకుమార్, గౌరవ సలహాదారులుగా బైరు శ్రీనివాసులు, మిరియాల యాకయ్య, బొల్లు చంద్రయ్య, కూన సారయ్య, ముత్యాల స్వామిని ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకుడు శివ్వారపు శ్రీధర్ పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, జూలై 12: ఇటీవల మంజూరైన కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ డీ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, కామర్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ ఒక్కో పోస్ట్ చొప్పున ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్ట్‌లో 55శాతం, ఎస్సీ, ఎస్టీలకు 50శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని, నెట్, స్లెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఈ నెల 16వరకు దరఖాస్తులను కళాశాలలో అందజేయాలని, 19న ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచచించారు.

## నాగరాజును వెంటనే అరెస్ట్ చేయాలి

గార్ల, జూలై 12: చెన్నారావుపేట మండలంలోని చింతలతండాలో గిరిజన దంపతులను హత్య చేసిన నాగరాజును వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా హరి నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గిరిజనులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని తెలిపారు. గిరిజన దంపతులను హత్య చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. నాయకులు శాంతికుమార్, వీరన్న, శ్రీను, రాజేశ్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ గోవిందరావు, విద్యార్థులు

## జూనియర్ కళాశాలలో వనమహోత్సవం

గార్ల, జూలై 12: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం జరిగింది. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ మొక్కలు నాటి భావితరాలను కాపాడుకోవాలన్నారు. పర్యావరణ కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతిక్క విద్యార్థి విధిగా మొక్కలు నాటి సంరక్షించుకోవాలని అన్నారు. అధ్యాపకులు రఘు, సోమన్న, నాగేశ్వరావు, రాంబాబు, శ్రీనివాస్, సత్యనారాయణ, రవీందర్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తొర్రూరు, జూలై 12: విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.హరిప్రసాద్ అన్నారు. మండలంలోని నాంచారిమడూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాలలో శుక్రవారం హెచ్ఎస్ బొల్లం విక్టోరియా ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సీహెచ్.మాధవి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. హెల్త్ అసిస్టెంట్స్ బి.శోభ, అనిత పాల్గొన్నారు.

## 'దివ్యాంగులకు పెన్షన్ రూ.6వేలకు పెంచాలి'

తొర్రూరు, జూలై 12: దివ్యాంగులకు పెన్షన్ రూ.6వేలకు పెంచాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ పోలేపాక శంకర్ అన్నారు. శుక్రవారం దివ్యాంగుల పోరాట సమితి తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు పెన్షన్ రూ.6వేలకు పెంచాలని, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. జిల్లా నాయకులు ఈదునూరి ఎల్లయ్య, ఎంఈఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ నకరికంటి వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అశోక్, తొర్రూర్ టౌన్ అధ్యక్షులు ఇబ్రహీం, కొండమ్మ, సందీప్ పాల్గొన్నారు.

## పెద్దముప్పారంలో వైద్య శిబిరం

దంతాలపల్లి, జూలై 12: మండలంలోని పెద్దముప్పారంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాణి ఆధ్వర్యంలో గ్రామంలోని 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వానకాలంలో సీజనల్ వ్యాధుల రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్ చలపతి, ఏఎన్ఎం సుమతి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ

డోర్నకల్, జూలై 12: రైలు నంబర్ 07278/07979 భద్రాచలం రోడ్డు (బీడీసీఆర్) నుంచి విజయవాడ (బీజెడ్ఏ) వెళ్లే ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జూలై 13వ తేదీ నుంచి ఆగస్టు 1వ తేదీ వరకు ప్యాసింజర్ రైళ్లు నడుస్తాయని పేర్కొన్నారు. మాజీ డీఆర్‌సీసీ మెంబర్ మైనుపాషా, డీఆర్ఎంకు భరతేశ్‌కుమార్ జైన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 12 : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని షీ టీమ్ ఎస్సై సునంద అన్నారు. శుక్రవారం ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని అమగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయొద్దన్నారు. ఏఎస్సైలు రమేశ్, ఆనందం, పాఠశాల హెచ్ఎం డానియల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థికి గాయాలు

దంతాలపల్లి, జూలై 12: ఓ విద్యార్థికి ప్రైవేట్ పాఠశాలలో గాయాలైన ఘటన మండల కేంద్రంలో జరిగింది. నర్సింహులపేట మండలం పడమటిగూడెం శివారు చారితండాకు చెందిన విద్యార్థి వరుణ్ స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్నాడు. తరగతి గదిలో తోటి విద్యార్థులు నెట్టేయడంతో కింద పడిపోయాడు. తలకు తీవ్ర గాయమై రక్తస్రావం కావడంతో ఉపాధ్యాయులు స్థానిక పీహెచ్‌సీకి తీసుకురాగా వైద్య సిబ్బంది చికిత్స అందించారు.

## గుర్తూరులో ముసలమ్మ జాతర

తొర్రూరు, జూలై 12: మండలంలోని గుర్తూరులో గుంజేడు ముసలమ్మ జాతర పండుగ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ నైవేద్యంతో కూడిన బోనాలను ముసలమ్మ తల్లి వద్దకు తీసుకెళ్లి తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

డోర్నకల్, జూలై 12: పోక్సో కేసులో నిందితుడిని డోర్నకల్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. సీఐ ఉపేందర్‌రావు తెలిపిన ప్రకారం.. మండలంలోని ఓ బాలికను మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఓ యువకుడు ఎనిమిది నెలలుగా వేధిస్తున్నాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు జూన్ 22న పోక్సోచట్టం కింద కేసు నమోదైంది. నిందితుడిని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.